విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 31 ఆగస్టు 2024 8 పేజీలు

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

కోటి మొక్కలు నాటేందుకు ప్రణాళిక

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

విశాలాంధ్ర-ఏలూరు: కాలుష్య రహిత పర్యావరణం అందించాలనే ఉన్నత లక్ష్యంతో పచ్చదనం పెంపుకోసం ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఏలూరు విచ్చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో వనమహోత్సవం లో భాగంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా శాసన సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ మన భవిష్యత్ బాగుండాలి భావితరాలకు చక్కటి పర్యావరణ అందించాలనే లక్ష్యంతో వన మహోత్సవ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. రాహుల్ కుమార్ రెడ్డి, డిఎఫ్ఓ రవీంద్రధామ, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ముప్పిడి వెంకటేశ్వరరావు, అరిమిల్లి రాధాకృష్ణా, ధర్మరాజు పత్సమట్ల, చిర్రి బాలరాజు, చింతమనేని ప్రభాకర్, మద్దిపాటి వెంకటరాజు, సొంగా రోషన్ కుమార్, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

ధరలు నియంత్రించాలని

1 నుంచి ఆందోళనలు

- 6న కలెక్టరేట్ వద్ద ధర్నా : సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర -ఏలూరు: నిత్యావసర ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల్ని నిరసిస్తూ, సెప్టెంబరు 1నుంచి 6వ తేదీ వరకు పెరుగుతున్న ధరల నియంత్రణ కోసం సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నట్లు సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిత్యం రైతు బజార్ల నుంచి ప్రజలు కొనుగోలు చేసే కూరగాయలు, బియ్యం, కందిపప్పు, మొత్తం ఎడాపెడా ధరలు పెరిగిపోవడంతో సామాన్యుడు వాటిని కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీకి ప్రజల సంక్షేమం పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం ▶మిగతా 2లో..

మొక్కే మానవుని జీవనాధారం

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: మొక్కతోనే మానవుని జీవనాధారం ముడిపడి ఉందని, మానవుల మనుగడకు మొక్కలు విరివిగా పెంచాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం భీమవరం మండలం బేతపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. తొలుత బేతపూడి మెయిన్ రోడ్డు వద్ద జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, జాయింట్ కలెక్టర్ మొక్కలు నాటి అనంతరం జిల్లా పరిషత్ స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంయుక్తంగా పాల్గొన్నారు. సభా కార్యక్రమం ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సభలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వర్షం వస్తున్నా ప్రకృతి ప్రేమికులు, వృక్ష ప్రేమికులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషికి జీవనాధారంగా ▶మిగతా 2లో

మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : పర్యావరణ పరిరక్షణకు, మానవుని మనుగడకు ప్రాణవాయువు నందించే చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆ దిశగా ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి, శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర రావు, అటవీ శాఖ అధికారి బి.నాగరాజు, ప్రజా ప్రతినిధులు బత్తుల వెంకటలక్ష్మి, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. తొలుత వన మహోత్సవ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టరు, ఎమ్మెల్యేలు ▶మిగతా 2లో..

84 కేజీల గంజాయి స్వాధీనం

ముగ్గురి అరెస్టు, ఇద్దరు పరార్

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : పుష్ప తరహాలో గంజాయి రవాణా చేసే ముఠాను గుట్టురట్టు చేశారు కిర్లంపూడి పోలీసులు.

ఆయిల్ ట్యాంకర్ లారీలో ప్రత్యేకంగా తయారు చేసిన అరలో గంజాయిని తరలిస్తుండగా మండలంలోని ▶మిగతా 2లో..

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లా వ్యాప్తంగా త్వరలో జరగబోయే వినాయక చవితి ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ సూచించారు. ఈ ఏడాది చవితి ఉత్సవాల

చవితి పందిళ్లకు దరఖాస్తు చేసుకోండి : ఎస్పీ

వివరాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందని వివరించారు. శుక్రవారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలు మధ్య నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలు వల్ల ఎదుటి వారికి ఇబ్బందులు ▶మిగతా 2లో..

వైసీపీ భవితవ్యం ప్రశ్నార్థకం

- ముఖ్య నేతలంతా టీడీపీ గూటికి
- అయోమయంలో ద్వితీయ శ్రేణి నేతలు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. పార్టీలో కీలక నేతలుగా ఉన్న వ్యక్తులంతా ఒకేసారి టీడీపీ గూటికి చేరడంతో ద్వితీయ శ్రేణి కేడర్ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. తమగోడు ఎవరికి వెళ్లబుచ్చుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. పార్టీ కిందిస్థాయి కేడర్ నిన్న మొన్నటి వరకు ఏలూరులో తమ సమస్యలను పార్టీ జిల్లా అధ్యక్షులు లేదా నగర అధ్యక్షుల దృష్టికి తీసుకువెళ్లేవారు. కొద్ది రోజుల క్రితం వీరు రాజీనామాలు చేయడంతో ఆ అవకాశం లేకుండా పోయింది. దీంతో పార్టీ పగ్గాలు పట్టుకొని ముందుకు నడిపించే వ్యక్తుల కోసం అధిష్టానం ఇప్పటికే అన్వేషణ ప్రారంభించింది. ప్రధానంగా ఏలూరు వైసీపీలో కీలక నేతలుగా ఎస్ఎంఆర్.పెదబాబు, ఎంఆర్డి బలరాం, బొద్దాని శ్రీనివాస్, మామిళ్ళపల్లి జయప్రకాష్, గుడిదే శ్రీనివాస్ పేరొందారు. 2024 ఎన్నికలకు ముందే పెదబాబు వైసీపీ కార్యక్రమాలకు అంటీముట్టనట్లు వ్యవహరిస్తూ వచ్చారు. ఇందుకు కారణం పార్టీ జిల్లా రథసారథిగా ఉన్న ఆళ్ల నాని స్వేచ్ఛ ఇవ్వని కారణంగా సరిగా పొసగలేదనే ప్రచారం అప్పట్లో జోరుగానే సాగింది. దీంతో పెదబాబు మౌనం దాల్చి తన సన్నిహితుల వద్ద మనసులో ఆవేదన వెళ్ళగక్కే వారని ఆ పార్టీ నేతలే ▶మిగతా 2లో

ప్రతి విద్యార్థి మొక్కలను పరిరక్షించాలి

విశాలాంధ్ర-ఆగిరిపల్లి: ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పెరిగే వరకు బాధ్యత తీసుకోవాలని ఈదర ప్రధాన ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మక్కే వేణు గోపాలరావు తెలిపారు. వన మహోత్స వం సంద ర్భంగా ఈదర ప్రధాన ప్రాథమిక పాఠశాలలో 30కి పైగా మొక్కలను నాటే కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. వేప, ఆరటి, జామ, సపోటా, సీతాఫలం, గోరింటాకు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వనాలను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలి

విశాలాంధ్ర- లింగపాలెం: లింగపాలెం మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ జేడి జయ ప్రకాష్ పాల్గొ న్నారు. ఎంపీడీవో, తహసీల్దార్, పాఠశాలలు, వసతి గృహాలు, పంచాయతీ కార్యాలయాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ముసునూరి వెంకటలక్ష్మి, తహసీల్దార్ నజీమ్, ఎంపీడీవో ఆశీర్వాదం, మండల పంచాయతీ విస్తరణ అధికారి రత్నకుమార్ మండలంలోని అన్ని శాఖల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నేడే ఇంటికి పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర-భీమడోలు: శనివారం భీమడోలు మండల వ్యాప్తంగా పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు భీమడోలు ఎంపీడీవో సీహెచ్.పద్మావతిదేవి తెలిపారు. శుక్రవారం భీమడోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ మాట్లాడుతూ సెప్టెంబర్ నెల ఒకటవ తేదీ ఆదివారం రావడం వలన ఒక్కరోజు ముందుగా ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలిపారు. భీమడోలు మండల గ్రామాల్లోని పింఛన్ లబ్ధిదారులు గమనించి అందుబాటులో ఉండాలని, 31న పింఛన్ పొందని వారికి సెప్టెంబర్ 2వతేదీ సోమవారం పింఛన్ ఇస్తారని ఎంపీడీఓ సూచించారు. భీమడోలు మండలంలో మొత్తం 8,065 మందికి రూ. 3కోట్ల86లక్షల 68వేలు ఇవ్వనున్నట్టు ఎంపీడీఓ పద్మావతిదేవి తెలిపారు.

వనమహోత్సవంలో ఆర్డీవో ఖాజావలి

విశాలాంధ్ర-భీమడోలు: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్.కె ఖాజావలి పిలుపు నిచ్చారు. జిల్లాలో లక్షమొక్కలు నాటాలనే లక్ష్యంతో శుక్రవారం భీమడోలులో చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ఏలూరు ఆర్డీవో ఖాజావలి, టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సీహెచ్సీ, మండల పరిషత్ కార్యా లయం, తహసీల్దార్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఈసంద ర్భంగా మొక్కలు పరిరక్షణకు అధికారులు కంకణబద్ధులై ఉండాలని కార్యాలయ సిబ్బందికి ప్రతిఒక్కరికి ఒక్కో మొక్కను దత్తతు ఇవ్వాలని ఆర్డీవో సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్సీ సూపరింటెండెంట్ సునీత, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో పద్మావతిదేవి, సర్పంచ్ పాము సునీత, జడ్పీటీసీ తుమ్మగుంట భవాని, జనసేన మండల అధ్యక్షులు ప్రతి మదన్, టీడీపీ నాయకులు పుల్లయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి (1వ పేజీ తరువాయి)

కలగ కూడదని చెప్పారు. ఈ ఏడాది వినాయక చవితి పందిళ్లు ఏర్పాటు కోసం వినాయక ఉత్సవ కమిటీలు https://ganeshutsav.net కు గాని ఫోన్ నెంబర్ 7995095800 వాట్సాప్ నంబర్‌కు అనుమతి కోసం సంప్రదిస్తే మీ నంబర్‌కి వచ్చే లింక్ పై క్లిక్ చేసిన తరువాత మీకు ఓటీపీ వస్తుందని వివరించారు. ఆ తరువాత అనుమతి కోరుతూ దరఖాస్తు కోసం గూగుల్ ఫారం ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ ను పూర్తి చేసిన తర్వాత ఆ దరఖాస్తు ఆధారంగా పోలీసులు విచారణ చేసి సింగిల్ విండో పద్ధతి ప్రకారం అనుమతి మంజూరు చేయనున్నట్టు తెలిపారు. నిమజ్జనం సమయంలో అశ్లీల నృత్యాలుగాని నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రతి ఒక్కరి బాధ్యత

(1వ పేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 'వృక్షో రక్షితి రక్షితః' అనే సంకల్ప దీక్షతో చెట్లను సంరక్షిం చడం వలన అవి మానవ మనుగడకు ప్రధానమైన ఆక్సిజన్ అందిస్తాయన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవ కార్యక్ర మాన్ని 60 రోజులు పాటు నిర్వహించుకునే విధంగా కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. నాటిన ప్రతీ మొక్కల్ని బ్రతికించడానికి అవసరమైన ట్రీ గార్డ్, నీటి సౌకర్యం వంటి జాగ్రత్తలను తీసుకున్నట్టు తెలి పారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ నేడు మొక్కలు నరికివెయ్యడం పర్యావరణ సమతుల్యత దెబ్బతిన డానికి ప్రధాన కారణం అన్నారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలు నాటడం కాదు వాటిని పరిరక్షించడం ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అటవీ శాఖ జిల్లా అధికారి బి నాగరాజు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దాస్. కె. రామచంద్రరావు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీవనాధారం

(1వ పేజీ తరువాయి)

మొక్కలు ఏదో ఒక రూపంలో భాగంగా ఉన్నాయి అనడంలో అతిశయోక్తి లేదన్నారు. కుమ్మరి, కమ్మరి, కొయ్య బొమ్మలు, నిర్మాణ సామాగ్రి, రైతుకు నాగలి, పేపరు, ప్రతిరోజు మనం వినియోగించే ఎన్నో తదితర వస్తువులు మొక్క ద్వారా వచ్చే కలపతోనే తయారవు తాయని గుర్తుంచుకోవాలన్నారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఒక పెరటిలో వేప చెట్టు ఉంటేనే జ్వరాలు, కామెర్లు వంటి వాటికి దూరంగా ఉండవచ్చుని, ఇటువంటి ఔషధ గుణాలు కలిగి ప్రకృతి ప్రసాదించిన వరంను మనం మొక్కలు నాటడం ద్వారా సమకూర్చుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణంలో విపరీతమైన మార్పులు చోటు చేసుకున్న కారణంగా సీజన్‌తో సంబంధం లేకుండా వాతావరణంలో వేడి పెరిగిపోయిందన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు 50 శాతం మేర పచ్చదనాన్ని పెంపొందిం చాలన్నారు. తొలుత భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ఆవరణలోని జాతీయ నాయకులకు, తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసారు. చివరిగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు చేతుల మీదుగా విద్యార్థులకు, గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఇన్‌చార్జి ఆర్డీఓ ఎం.అచ్యుత్ అంబరీష్, గ్రామ సర్పంచ్ తిరుమల యామినీ దేవి, జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఆశ కిరణ్, డ్వామ పీడీ పి.సుజాత, భీమవరం తాహసిల్దార్ రావి రాంబాబు, ఎంపీడీవో కె.వెంకట లక్ష్మి, మండల అధ్యక్షులు మేక శ్రీనివాసరావు, రావూరి లాజర్, స్థానిక ప్రజాప్రతి నిధులు కె.నాగేశ్వరరావు, శేఖర్, రమేష్, ఎంఈఓలు, వైద్య, రెవెన్యూ, ఐ సి డి ఎస్, డ్వామా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలు

(1వ పేజీ తరువాయి)

చేశారు. తాను అధికారంలోకి వస్తే 100 రోజులలో ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన మోదీ అధికారం చేపట్టి పదేళ్లు దాటినా చేసిన వాగ్దానాన్ని నిలుపుకోలేదని ధ్వజమెత్తారు. మోడీ పాలనలో నిత్యావసర ధరలు నింగి నంటితే.. పెట్రోలు, డీజిల్ ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోయాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని మండలాలలో ధరలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1 నుండి 5 వరకు ఆందోళనలకు చేపడు తున్నామన్నారు. సెప్టెంబర్ 6వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడతామని తెలి పారు. జిల్లాలోని అన్ని మండలాలలో సిపిఐ శ్రేణులు, ప్రజా సంఘాలు, పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళన జయప్రదం చేయాలని కోరారు.

భవితవ్యం ప్రశ్నార్థకం

(1వ పేజీ తరువాయి)

గుసగుసలాడుకున్నారు. అందువలనే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా పెదబాబు వర్గీయులు పార్టీకి సహకరించకుండా ఎన్నిక లకు దూరంగా ఉన్నారనే ప్రచారం కూడా జోరుగా సాగింది. ఆళ్ల నానికి వెన్నంటే ఉన్న మామిళ్ళపల్లి జయప్రకాష్ సైతం రెడ్ క్రాస్ చైర్మన్ గా ఉన్న సమయంలో ఉద్యోగుల నియామకాలు, నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలపై విచారణ ఎదుర్కొనడంతో ఆయన సైతం తదనంతరం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. మరొక కీలక నేతగా ఉన్న ఎమ్మార్డి బలరాం సైతం ఎన్నికలకు ముందే తెలుగుదేశం పార్టీలో చేరారు. నామినేటెడ్ పోస్టుల్లో ఒకటైన ఏలూరు ఈడ చైర్మన్ పదవి తొలగింపులో మనస్థాపానికి గురైన బలరాంను ఎమ్మెల్యే బడేటి చంటి టీడీపీలోకి ఆహ్వానించడంతో బలరాం కూడా టీడీపీలో చేరారు. తర్వాత ఈడ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బొద్దాని శ్రీనివాస్ కొంతకాలం పదవిలో కొనసాగినా తర్వాత 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించి వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోవడంతో నేత లందరూ సందిగ్ధంలో పడ్డారు. ఈ తరుణంలోనే గత కొంతకాలం నుండి పార్టీ తరపున నామినేటెడ్ పదవులు పొందిన నేతలంతా తమ పదవులకు రాజీనామా చేసుకుంటూ రాగా బొద్దాని శ్రీనివాస్ సైతం పదవికి రాజీనామా చేశారు. అనంతరం స్థానిక రాజకీయ పరిణామాలతో పార్టీకి గుడ్ బై చెప్పేసారు. ప్రస్తుతం పార్టీలో చెప్పుకోదగ్గ నేతలుగా డిప్యూటీ మేయర్లుగా కొనసాగుతున్న గుడిదేసి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ అన్నారు. వీరిరువురూ 2021 నగర పాలక సంస్థ ఎన్నికల అనంతరం ఆళ్ల నాని ఆశీస్సులతో డిప్యూటీ మేయర్లు అయ్యారు. పార్టీకి వెన్నుదన్నుగా ఉంటారనుకున్న ఆళ్ళ నాని తన వ్యక్తిగత కారణాల రీత్యా పార్టీ పదవులకు రాజీనామా చేసారు. అప్పటికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయకపోవడంతో వైసీపీని భుజాన వేసుకొని ముందుకు తీసుకెళ్తా రని ద్వితీయ శ్రేణి క్యాడర్ యోచించింది. అనూహ్య రీతిలో కొద్ది రోజుల తరువాత ఆళ్ల నాని వైసీపీ సభ్యత్వానికి సైతం రాజీనామా చేయడంతో ఒక్కసారిగా క్యాడర్లో స్తబ్దత నెలకొంది. ఈ విధంగా పార్టీ ముఖ్య నేతలంతా టీడీపీ గూటికి చేరడంతో ఏలూరులో వైకాపా బాధ్యతలు చేపట్టే సమర్థత గల నేతల కోసం వైసీపీ అధిష్టానం వెతుకులాట ప్రారంభించింది. త్వరలో మరో 29 మంది కార్పొరేటర్లు సైతం టిడిపి తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండ టంతో ఏలూరు నియోజకవర్గంలో, స్థానిక సంస్థగా ఉన్న నగరపాలక సంస్థలో తెలుగు దేశం పార్టీ తన హవా కొనసాగించనుందని చెప్పడంలో సందేహం లేదు.

నేడు పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-ఏలూరు: శనివారం సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వనున్నట్టు ఏలూరు పార్ల మెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఒకరోజు ముందుగానే పెన్షన్లు, ఉద్యోగుల జీతాలు చెల్లించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షతకు నిదర్శనం అన్నారు. సెప్టెంబర్ 01 ఆదివారం అయినందున పెన్షన్లు తీసుకునే లబ్ధిదారులు ఇబ్బంది పడకూడదని ఈ నెల 31 శనివారం నాడు పెన్షన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 31వ తేదీన అందుబాటులో లేని లబ్ధిదారులకు సెప్టెంబర్ 2 సోమవారం పెన్షన్లు అందచేస్తారన్నారు.

పిహెచ్‌సి సిబ్బంది సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి పీహెచ్సీలో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను పరిష్కరించి విధిగా రోగులకు అందాల్సిన సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ముదినేపల్లి-2 ఏఎన్ఎం నిమ్మగడ్డ ఎలీనరాణి ఉత్తమ అవార్డు అందుకున్నం దుకు ఆమెను ఎంపీపీ సత్కరించారు. పీహెచ్సీలో ఏమైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఆసుపత్రిని పరిశీలించి రోగులను సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వ నిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దాతల సహకారంతో పిహెచ్సి అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైద్యాధికారి శాంతిశ్రీ, ఎంపీడీవో కార్యాలయ ఏవో రమణబాబు, సుబ్బారావు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పిలు , సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ అందజేత

విశాలాంధ్ర – కైకలూరు : మండలంలోని పల్లివాడ యుపి స్కూల్‌కు అదే గ్రామానికి చెందిన నయన్ మత్తి రమేష్, శ్రీనివాసరావు శుక్రవారం ప్రింటర్ను వితర ణగా అందించారు. వారి తండ్రి లక్ష్మీనారా యణ జ్ఞాపకార్థం రూ.18 వేల విలువచేసే ప్రింటర్ను లయన్స్ క్లబ్ ఆకివీడు ఆదర్శ ద్వారా అందించారు. వారికి ప్రధానోపా ధ్యాయులు పివి. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి జ్యోతి రెడ్డి, కోశాధికారి మణి, రీజియన్ అధ్యక్షులు జి.కృష్ణమూర్తి, కార్యదర్శి ఎం.రమేష్, సర్పంచ్ దుట్ట మణి, మాజీ ఎంపీటీసీ మత్తి వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నున్న మహాలక్ష్మణుడు, ఉపా ధ్యాయురాలు మేడూరి నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనం (1వ పేజీ తరువాయి)

కృష్ణవరం టోల్ గేట్ పోలీసులు పట్టుకున్నారు. పెద్దాపురం డిఎస్పీ కె. లతాకుమారి కిర్లంపూడి పోలీసు స్టేషనులో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుండి గంజాయిని చెన్నైకు తీసుకుని వెళుతున్నారనే సమాచారం మేరకు కిర్లంపూడి ఎస్ఐ జె. సతీష్ గురువారం తన సిబ్బందితో టోల్ గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారన్నారు. లారీ క్యాబిన్‌లో ప్రత్యేకంగా అరను తయారు చేసి తరలిస్తున్నట్టు గుర్తించినట్టు తెలిపారు. లారీలో ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని 84 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి విలువ సుమారు రూ.4 లక్షలు ఉంటుందన్నారు. రవాణా చేస్తున్న లారీని సీజ్ చేశామన్నారు. గంజాయి ముఠాను పట్టుకున్న సిబ్బందిని ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ఈ సమావేశంలో సీఐ లక్ష్మణరావు, సిబ్బంది ఉన్నారు.

పచ్చదనాన్ని పెంచండి

- వాతావరణ సమతుల్యత కాపాడండి
- మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర -నూజివీడు :నేటి ఆధునిక సమాజంలో సహజ వనరులని పెంపొందించడం ద్వారా వాతావరణ సమతుల్యతను పరిరక్షిస్తే ప్రజలు ఆయురారోగ్యాలతో జీవిస్తారని రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వనం- మనం కార్యక్రమంలో భాగంగా నూజివీడు మండలం బత్తుల వారి గూడెం లోని నగరవనంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్థసారథి ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, డీఎఫ్ఓ రవీంద్ర ధామ, నూజివీడు ఆర్డీవో భవాని శంకరి లతో కలిసి రావి, వేప మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి సారథి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతోపాటు వాటి పోషణ బాధ్యతలను తీసుకొని వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనం పెరుగుదలకు సహకరించినవారవు తారని అన్నారు. నూజివీడులో మినీ జూ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతూ రానున్న రెండు సంవత్సరాలలో నూజివీడులో జూ ఏర్పాటు చేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ఒక రోజులోనే జిల్లాలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని, కార్తీకమాసం వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల వారి గూడెం సర్పంచ్ ముసునూరి లక్ష్మీకాంతమ్మ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుమతులు లేని గుడి నిర్మాణం ఆపాలి

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : భీమవరం మండల పరిధి గూట్లపాడు గ్రామంలో రక్షిత మంచినీటి చెరువు గట్టుపై ఎటు వంటి అనుమతులు లేకుండా గుడి నిర్మాణం చేస్తున్నారని, దీనిని వెంటనే ఆపాలని ఆ గ్రామ ప్రజలు గురువారం జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందించారు.

అనంతరం వారు మాట్లాడుతూ మేము తరతరాలుగా ఈ గ్రామంలో పుట్టి పెరిగి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా మని, ఆ గ్రామంలో మేమంతా అన్నదమ్ములుగా జీవిస్తున్నామని, ఈ మధ్యకాలంలో కొందరు ఈ గ్రామ నిర్వాసితులకు ఇబ్బంది కలిగించే విధంగా పంచాయతీ చెరువుగట్టుపై సుమారు 100 సంవత్సరాలు పైబడి ఉన్న చెట్టును తొలగించి ఆ ప్రదేశంలో గుడి నిర్మాణం చేపడుతున్నారని ఈ గుడి నిర్మాణం వల్ల నిర్వాసితులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని ఆ గ్రామ పంచాయతీలో మొరపెట్టినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని మా వేదన ఆలకించి తగు న్యాయం చేయాలని జెసికి విన్నవించామని తెలిపారు.తగు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జెసి తెలిపారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొచ్చర్ల మణి రత్నమాల, రామాయణంలక్ష్మి,ఆర్ దుర్గా దేవి, పవన్ కుమారి, పాండురంగారావు, పార్వతి కే దేవి పార్వతి,ఆర్ వెంకటలక్ష్మి, మరి కొంతమంది మహిళలు ఉన్నారు.

దోమల నివారణకు పటిష్ట చర్యలు

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక కొత్తపేట 43వ డివిజన్ నూకాలమ్మ గుడి ప్రాంతాలలో నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ మాలతి నేతృత్వంలో డ్రైనేజీలు పూడిక తీత, మలేరియా దోమలు,క్రిమి కీటకాలు ప్రబలకుండా ఆధునీకరణతో కూడిన మిషన్ గన్స్ తో నగర పురవీధులలో స్ప్రే చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ ధావాల రంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అనారోగ్యం కలిగిన వెంటనే వైద్యులను సంప్రదించి సత్వర చికిత్స పొందడం వలన వ్యాధులు ముదరకుండా జాగ్రత్త వహించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ రాజారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ తుంపాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిట్టడవుల్లా ఖాళీ స్థలాలు

- పాములు, విషపురుగులు, కోతులు, కుక్కల స్వైర విహారం
- భయం గుప్పెట్లో నివాసితులు
- పట్టించుకోని గ్రామపంచాయతీ

విశాలాంధ్ర-ముదినేపల్లి : గ్రామంలో నివాసాల మధ్య ఖాళీస్థలాలు దశాబ్దాల పాటు చిట్టడవుల్లా మారాయి. దట్టమైన పొదలు , చెట్లు భయానక వాతావరణం ఇండ్ల నివాసాల మధ్య ఈ పరిస్థితి నెలకొంది. అధికారులు పట్టించుకోరు, ప్రజా ప్రతినిధులు కన్నెత్తి చూడరు. ఇది ముదినేపల్లి అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో కనిపిస్తుంది. ఈ ప్రాంత వాసులు కొందరు కాలం చేయడం వారి వారసులు ఇక్కడ నివాసం ఉండకపోవ డంతో ఇళ్ళు పాడై కాలక్రమంలో తుప్పలు, చెట్లు, ముళ్ళపొదలు, పుట్టలతో నిండుకు న్నాయి. అడవిలా మారిన ఈ ఖాళీస్థలాల్లో కోతులు స్వైర విహారం చేస్తూ నివాసాలు ఉంటున్నాయి. ఇండ్లలో చొరబడి పిల్లలను, మహిళలను కోతులు గాయపరుస్తున్నాయి. ఓ ప్రక్క కుక్కల మందలు ఎక్కువ రాత్రి వేళల్లో రహదారి వెంబడి వెళ్లాలంటే భీతి గొల్పు తున్నాయి. పొదల్లో ఉన్న కుక్కలు ఒక్కసారిగా ప్రజలపై పడి గాయపరుస్తున్నాయి. ఎక్కడ చూసినా పాములు, విషపురుగులు భీకర పరిస్థితులలో కాలనీవాసులు కాలం గడుపు తున్నారు. స్థానిక అధికారులు, గ్రామ పంచా యతీ పట్టించుకోకపోవ డంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా చర్యలు శూన్యం. ఇండ్లలో నుండి బయటికి రావాలంటే భయపడుతున్న పరిస్థితులపై జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి సమస్య పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మాదక ద్రవ్యాలతో భవిష్యత్ నాశనం

విశాలాంధ్ర -భీమవరం: యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడితే బంగారు భవిష్యత్‌తో పాటు దేశ భవిష్యత్ నాశనమవు తుందని భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి న్యూటన్ అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక, బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కోర్టు ఆవరణలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూటన్ మాట్లాడుతూ సరదా కోసం మాదక ద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని, ఇలాంటి సరదాలు వద్దని సూచిం చారు. మాదక ద్రవ్యాలు సేవించినా, కలిగి ఉన్నా చట్ట ప్రకారం నేరమని తెలిపారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్యనభ్య సించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. సీనియర్ న్యాయ వాదులు కె.వి.రమేష్, ఆడబాల శ్రీనివాస్, ఎన్.గోపాల కృష్ణ, బీ.వీ.వి రత్నంలు మాట్లా డుతూ చెడు వ్యసనాలకు బానిసలై చదవ కుండా సంతోషంగా ఉన్నామని ఊహించు కుంటే జీవితమంతా కష్టాలు, శ్రమతో గడపాల్సి ఉంటుందన్నారు. కార్యక్ర మంలో సంఘసేవ కుడు చెరుకువాడ రంగ సాయి, అల్లం నాగబాబు, కె.అమూల్య, ఎస్.వెంకటేష్, జి.ఎన్.మూర్తి, డి.వి.సాగర్ తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డ్ కైవసం చేసుకున్న రేడియో విష్ణు 90.4

విశాలాంధ్ర -భీమవరం: శ్రీవిష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాల కమ్యూనిటీ రేడియో స్టేషన్ "రేడియో విష్ణు 90.4" సుదీర్ఘ నిరంతర రేడియో నాటకం ప్రసారం చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, భీమవరం క్యాంపస్‌లోని వివిధ సంస్థలకు చెందిన 100 మంది విద్యార్థుల రేడియో జాకీల భాగస్వామ్యంతో ఈ ప్రసారం 72 గంటల 30 నిమిషాల 30 సెకన్ల పాటు ప్రచారం చేసి శ్రోతలను అబ్బుర పరిచారు. ఈ సంద ర్భంగా శు క్రవారం శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి.విష్ణు రాజు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికేట్‌ను ఆవిష్కరించి, అద్భుతమైన విజయాన్ని సాధించిన కళాశాల సిబ్బందిని, విద్యార్థులను అభినందిం చారు. రేడియో కార్యక్రమాలు ప్రతిరోజూ 12 గంటల పాటు ప్రసారం అవుతున్నాయని, అంతర్జాతీయ స్థాయిలో దీనిని శ్రోతలు వినేందుకు గాను గ్లోబల్ యాక్సెస్‌ను అనుమతించే ఐ.ఓ.ఎస్. మరియు ఆండ్రాయిడ్ యాప్‌లను కూడా ప్రారంభించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాస రావు, డైరెక్టర్ జె. ప్రసాద రాజు, డైరెక్టర్- స్టూడెంట్ అఫైర్స్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి. శ్రీనివాసరాజు, బి.వి.రాజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.ఆర్.కె. రాజు, రేడియో 90.4 ప్రోగ్రాం హెడ్ ప్రసాద్ కలిగొట్ల, వి.వి. సుబ్రహ్మణ్యం, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పరుగు పందెంలో నాగలక్ష్మిదుర్గకు మొదటి స్థానం

విశాలాంధ్ర-తణుకు:నేషనల్ స్పోర్ట్స్ డే పురస్కరించుకుని స్థానిక చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పరుగు పందెం పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో స్థానిక ఎస్ కె ఎస్ డి మహిళా డిగ్రీ కళాశాల విద్యా ర్థిని బి. నాగ లక్ష్మి దుర్గ మొదటి స్థానం సాధించింది. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ కెప్టెన్ యు.ఎల్.సుందరీబాయ్, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి ,కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం. రత్నకుమార్ తదితరులు నాగలక్ష్మిదుర్గను అభినందించారు.

నూజివీడులో రహదారులు ధ్వంసం

విశాలాంధ్ర- నూజివీడు :నూజివీడు పట్టణ పరిధిలోని పలు రహదారులు ధ్వంసమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నూజివీడు నుండి విస్సన్నపేట వెళ్లే ప్రధాన రహదారి కొప్పుల వెలమపేట వద్ద పూర్తిస్థాయిలో ధ్వంసమై పెద్దపెద్ద గోతులతో ప్రమాద భరితంగా మారాయి. తెలంగాణ రాష్ట్రం నుండి నూజివీడు మీదగా విజయవాడకు,ఏలూరు కు,మచిలీపట్నంకు వెళ్లేందుకు ప్రధాన రహదారి ఇదే కావడంతో ఈ రహదారిలో ప్రతిరోజు వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. అనునిత్యం ఈ ప్రాంతంలో ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది. నూజివీడు నుంచి పోతిరెడ్డిపల్లి వెళ్లే రహదారి పరిస్థితి ఇదే విధంగా ఉంది. పట్టణ శివారులోని సాయిబాబా గుడి వద్ద రహదారి పూర్తిగా ధ్వంసం అవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి గత కొంత కాలంగా ఉన్నా ఏ ప్రజా ప్రతినిధి గాని, సంబంధిత శాఖ అధికారులు కానీ వీటి మరమ్మతులపై దృష్టి పెట్టకపోవడం శోచనీయం.

చెట్లకు విషపు ఈగలు

భయాందోళనలో ప్రజలు

విశాలాంధ్ర-నరసాపురం : మండలంలోని రుస్తుంబాద గ్రామంలో స్థానిక లెప్రసి హాస్పిటల్ ఎదురుగా కాలువ అవతల గల రోడ్డు పక్కన వ్యవసాయ పొలాలకు అనుకుని ఉన్న ఒక మామిడి చెట్టుకు విషపు ఈగల పట్టు పట్టింది. ఈ ఈగలు అత్యంత ప్రమాదకరం. గతంలో ఇటువంటిది పేరుపాలెం గ్రామంలో పట్టింది. దానివల్ల పశువులు చని పోయాయి. మనుషులకు కూడా అనేక రకాలుగా ఇబ్బంది కలిగింది.దీనిని దృష్టిలో పెట్టుకుని స్థానిక ప్రజలు భయభ్రాంతు లకు గురవుతున్నారు. స్థానికుడు ఆకన ప్రసాదు అనే వ్యక్తికి ఈగ కొట్టడం వల్ల అస్వస్థత గురై స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషపు ఈగల పట్టుని తొలగించి రక్షణ కల్పించవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

అనారోగ్య బాధితులకు ఆర్యవైశ్య సంఘం బాసట

విశాలాంధ్ర- పాలకోడేరు: పాలకోడేరు గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన మండ సోమేశ్వరరావు, అతని భార్య , కుమారుడు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇంటికే పరిమితమై దుర్భరమైన పరిస్థితిలో ఉండగా వారి స్నేహితుల ద్వారా ఆకివీడుకు చెందిన మండల ఆర్యవైశ్య సంఘం సన్నిధి రామ వెంకటేశ్వరరావు, గుంట్ల గణపతి, గుర్రం శ్రీనివాసరావు తదితర సంఘ సభ్యులు తెలుసుకొని ఒక లక్ష 5000 రూపాయలు సేకరించి శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిర్లం చర్ల సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి కందగల్లు రఘు రాములు ఉపాధ్యక్షులు కోడూరి కుమార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి మానవత్వంతో ఆర్థిక సహాయం చేసిన ఆకివీడు మండల ఆర్య సంఘ సభ్యులను ప్రశంసించారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవా లని కోరారు. కార్యక్రమంలో చర్లంచర్ల శ్రీనివాసరావు, సన్నిధి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా కళాశాలలోని మౌలిక సదుపాయాలు, ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన అన్నారు. డిగ్రీ



మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వీయా క్రమశిక్షణతో విద్యార్థులు కలలను సాకారం చేసుకోవాలని విద్యార్థులను ఆల్ రౌండ్ ప్రతిభతో తీర్చిదిద్దుతామన్నారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ కార్యక్రమాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్, సైన్స్ లేబ్, లేబరేటరీ, లైబ్రరీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాలు, ఉమెన్ ఎంపవరుమెంట్ సెల్ పనితీరు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.డి.వి.సత్యనారాయణ, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద స్వామి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడ వలసిన బాధ్యత ఉందని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. శుక్రవారం జీలుగుమిల్లి జడ్పీ

హైస్కూల్లో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పెంచి బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. ప్రకృతి నుండి వచ్చే ఆక్సిజన్ ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఉన్నారు. మొక్కల పెంపకాన్ని బంధువుల వలె చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, మండల జెడ్పీటీసీ సభ్యులు మల్లం వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడ వచ్చని పరింపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం మండల

కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో పరింపూడి గ్రామ పంచాయతీలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి బుజ్జిబాబుతో కలసి సర్పంచ్ విజయ కుమారి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రస్తుత సీజనల్ జ్వరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిణి జె. కల్పనారాణి తెలిపారు.టి నరసాపురం పంచాయతీలోని పుట్రేపు గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్పనా రాణి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్నాయని ఆమె తెలిపారు. డెంగ్యూ లక్షణాలు ఉండే కొత్త వెరియంట్ జ్వారాలు అధికంగా కనిపిస్తున్నాయని ఆమె తెలిపారు . కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. జ్వరంగా ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్యం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగబాబు, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా వర్కర్ లలిత తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-కుక్కునూరు: ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు జ్వరాల బారిన పడి మంచం పట్టారని, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం, వైద్య ఆరోగ్యశాఖ తక్షణం స్పందించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. శుక్రవారం జిన్నేలగూడెంలో కల్లూరి భీమయ్య అధ్యక్షతన శాఖ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలందరూ జ్వరాల బారిన పడ్డారని తెలిపారు. ముఖ్యంగా జ్వరాలు ప్రబలిన గ్రామాలలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించాలని కోరుతూ సెప్టెంబర్ 1 నుండి 5వ తేదీ వరకు మండల స్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తామని,6వ తేదీన ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఆందోళనలను, జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను సిపిఐ శ్రేణులు, ప్రజా సంఘాలు విజయవంతం చేయాలని

పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, పోలవరం నియోకవర్గ కార్యదర్శి కారం దారయ్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల,జిల్లా కౌన్సిల్ సభ్యులు కొన్నే లక్ష్మయ్య, ఐతా సురేష్, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి తండ్రి పాపయ్య జ్ఞాపకార్థం జిన్నెల గూడెంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య చేతులమీదుగా గిరిజనులకు జామ, మామిడి, వివిధ రకాల 100 మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైసాక్షి రాము పాల్గొన్నారు.

వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రస్తుతం టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు కేసులు బాగా పెరుగుతున్నాయని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధుల బారిన పడిన వారికి రక్తంలోని ప్లేట్లెట్ల సంఖ్య తగ్గిపోవడంతో సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్ దాతల కొరత ఏర్పడుతుందని, సమయానికి ప్లేట్లెట్స్ దాతలు దొరకకపోతే ప్రాణాలకే ప్రమాదవని, ఆరోగ్యంగా, ఉన్న యువకులు ముందుకు వచ్చి అవసరమైన వారికి ప్లేట్లెట్స్ దానం చేయవలసిందిగా కోరారు. స్వచ్ఛందంగా ప్లేట్లెట్స్ దానం చేయదలచిన దాతలు రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ 08812224722 ను సంప్రదించసని తెలిపారు. డెంగ్యూ టైఫా యిడ్ వ్యాధులు బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు వహించాలని, డెంగ్యూ దోమలు వ్యాప్తి చెందడానికి ప్రధాన కారణం నీరని, కాబట్టి

ఇల్లు, పరిసర ప్రాంతాల్లో నీరును నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎవరైనా అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్ల , కండరాల నొప్పి,కళ్ళ వెనుక నొప్పి, వాపు శోషరస కణుపులు, వికారం, వాంతులు, దద్దుర్లు, అలసట వంటి లక్షణాలను కలిగి ఉంటే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంబంధిత పరీక్షలు చేయించు కుని జాగ్రత్త పడాలని కృష్ణారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి కేబీ సీతారాం, డాక్టర్ వరప్రసాదరావు, డాక్టర్ జి స్పందన, పి ఆర్ ఓ కే వి రమణ తదితరులు పాల్గొన్నారు.

వృక్ష సంపదను భావితరాలకు అందించాలి

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : పర్యావరణ హితమైన వృక్ష సంపదను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యతను సామూహికంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న వనం - మనం కార్యక్రమం ఏలూరులో పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. ఏలూరు పంపుల చెరువు ప్రాంతంలో వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, కమిషనర్ ఎ.భాను ప్రతాప్, ఇతర అధికారులు, కార్పొరేటర్లు మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే చంటి అక్కడున్న వారందరితో మొక్కలు నాటేందుకు కంకణబద్దులు కావాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ వనం - మనం తొలి విడత కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి

మొక్కలు నాటే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి ఇంటి ప్రాంగణంలో, ప్రతి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటేందుకు సంసిద్దులు కావాలన్నారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఏలూరు నగరంలో ప్రతి డివిజన్లో మొక్కలు నాటే కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటి మేయర్ చోడే వెంకటరత్నం, కో - అప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్. పెదబాబు, టిడిపి నాయకులు ఎమ్మార్డీ బలరాం, కొట్టు మనోజ్, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు ఎస్ఐ.గా స్వామి

విశాలాంధ్ర - పెంటపాడు: పెంటపాడు ఎస్.ఐ.గా కె.సి.హెచ్.స్వామి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఏ ఒక్కరు శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రవర్తిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా మహిళలతో అసభ్యకరమైన ధోరణి కలిగి ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

ట్రాఫిక్, బహిరంగ మద్యపానం, గంజాయి వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించ నున్నట్లు వెల్లడించారు. ప్రజా సేవలో నిత్యం అందుబాటులో ఉంటామని ఎస్.ఐ.స్వామి అన్నారు. ఈయనకు స్టేషన్ సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

ప్రజా ప్రతినిధుల మధ్య వివాదం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీపీ గంజి మల రామారావుకు, వైస్ ఎంపీపీ మట్ట వనజాక్షికి పరస్పర వివాదం చోటు చేసుకుంది. శుక్రవారం రాష్ట్ర

వ్యాప్తంగా నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమానికి , మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన ఎంపీపీ, వైస్ ఎంపీపీల మధ్య వివాదం చెలరేగింది. వివరాలలోకి వెళితే మండల పరిషత్ నిధులు నుండి అభివృద్ధి పనులు చేసేటప్పుడు, కనీసం వైస్ ఎంపీపీకి కూడా చెప్పడం లేదని, వైస్ ఎంపీపీ వనజాక్షి, ఎంపీపీ రామారావును అడగగా, ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. మండల పరిషత్ నిధులతో చేస్తున్న అభివృద్ధి పనుల గురించి తమకు చెప్పకపోవడం ఏమిటని, దాని పరిణామం వేరేగా ఉంటుందని , ఒకరికి ఒకరు పరస్పరంగా వాగ్వాదానికి దిగారు.

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన లను వెలికితీయటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఏపీ నిట్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ అసోసియేట్ డీన్ డాక్టర్ వి.సందీప్ తెలిపారు. అఖిల

భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసిటీఈ), విద్యా మంత్రిత్వ శాఖ (కేంద్ర ప్రభుత్వం) సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 పై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్యులు ఫణీకృష్ణ కర్రి కోఆర్డినేటర్ గాను, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ పి.శంకర్ మెంటర్ గా వ్యహహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అంకుర పరిశ్రమలను ఏర్పాటుచేసి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులతో ముందుకురావాలన్నారు. సెప్టెంబర్ 9న నిర్వహించే ఇంటర్నల్ కాంపిటేషన్ కార్యక్రమానికి 30 టీమ్ల వరకు తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశాలు న్నాయని చెప్పారు.

దాడి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: వ్యక్తి పై దాడి చేసిన ఘటనలో ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన మానికల గంగరాజు తన ఇంటి చుట్టూ కంచెగా పచ్చని క్లాత్ కట్టుకొంటుండగా అదే గ్రామానికి చెందిన మానికల లక్ష్మీ నారాయణ, వెంకన్న బాబు, నాగు లు అతని ఇంటి స్థలం లోకి అక్రమంగా ప్రవేశించి గొడవ పెట్టుకుని కొట్టి గాయపరిచారు. గంగరాజును కుటుంబ సభ్యులు చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వన మహోత్సవం

విశాలాంధ్ర – కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం డిప్యూటీ సిఎం కొనెదల పవన్ కల్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవం కార్యక్రమం చేపట్టారు. పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చే పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్‌ను హరిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రతి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ స్థలాలులో మొక్కలు నాటే కార్యక్రమంనకు పిలుపు ఇచ్చారు. అందులో భాగంగా మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో సర్పంచ్ శాకా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మొక్కలు జీవకోటికి ప్రాణాధారం అని సర్పంచ్ శాకా శ్రీనివాస్ అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించిన నాడే పర్యావరణ సమతుల్యం కాపాడుతుందని పేర్కొన్నారు. అనంతరం వృక్ష జాతిని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శివ చక్రవర్తి, డిజిటల్ అసిస్టెంట్ దాసు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సైగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర – కపిలేశ్వరపురం : కపిలేశ్వరపురం మండలం అంబేద్కర్ కోనసీమ జిల్లా మండలంలోని అంగర ఎస్సైగా రవికుమార్ బాధ్యతలు చేపట్టారు. రాజమహేంద్రవరం సిఐడి విభాగం నుంచి ఆయన అంగర ఎస్సైగా వచ్చారు. స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శాంతి భద్రతల పర్యవేక్షణ లకు కృషి రవికుమార్ తెలిపారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఏడుగురికి జరిమానా

విశాలాంధ్ర – జగ్గంపేట : మూడు రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ 7 గురికి జరిమానా విధిని చినట్లు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి, పట్టుపడిన వారిపై కేసులు నమోదు చేశారు. వారిని శుక్రవారం పెద్దాపురం కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ జి కృష్ణ శేషచార్య ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున 70 వేలు జరిమానా విధించినట్లు ఎస్సై చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

విష జర్వాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర – నిడదవోలు : విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాడిమళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కే ఆశలత అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశాల మేరకు 29 నుండి 31 వరకు తాడిమళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఫీవర్ సర్వేలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కోరుమామిడి లో గురువారం ఉనకరమిల్లి లో శుక్రవారం ఫీవర్ సర్వేలు నిర్వహించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. మెడికల్ క్యాంపు నందు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశాలత మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవడం, మురుగు నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఓ దేవదాసు, పి హెచ్ ఎన్ ఎమేలీ యమ్మ, హెచ్ వి రత్నమ్మ, సచివాలయ వైద్య సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : మంత్రి

విశాలాంధ్ర – ఉండ్రాజవరం: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కను నాటి వృక్షంగా మార్చాలన్నారు రాష్ట్ర సాంస్కృతిక,పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్. శుక్రవారం మండల కేంద్రం, ఉండ్రాజవరం, బౌద్ధ ధమ్మ పీఠం లో, పీఠాధిపతి భంతే అనాలయో ఆధ్వర్యంలో నిర్వహించిన వనం కోసం మనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్క నాటి, వృక్షంగా మార్చాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పర్యావరణ ప్రేమికుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రకృతి సంపదను భవిష్యత్ తరాలకు అందించాలని, వన మహోత్సవాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, కూటమి నాయకులు, టిడిపి, బిజెపి, జె ఎస్ పి ల మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, బూరుగుపల్లి శివరామకృష్ణ, వీరమల్ల బాలాజీ, ఉండ్రాజవరం టిడిపి నాయకులు గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం, కుడప చక్రపాణి, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : ఎంపీ

విశాలాంధ్ర – కాకినాడ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కోరారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ జేఎన్టీయూలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల ఆవరణలో అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకర జీవితానికి ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటివాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర – కాకినాడ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ కార్యవర్గ సమావేశం గురువారం కాకినాడలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఏళ్ల తరబడి పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతక్షణమే పర్మినెంట్ చేయాలని, కాంట్రాక్ట్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తే సహించేదే లేదని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని, ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, బ్యాంక్స్, రైల్వేస్, పోర్ట్స్, ఎయిర్ ఇండియా లాంటి సంస్థలను ప్రభుత్వంలోనే కొనసాగించాలని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుని విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలనే నిర్ణయాలను ఎన్డీఏ కూటమి విరమించు కోవాలని ప్రసాద్ అన్నారు. కాకినాడలో నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు, మాస్కులు, రైన్ కోట్స్, నైట్ శానిటేషన్ చేసే కార్మికులకు రేడియం కోట్స్ మంజూరు చేయాలని ప్రసాద్ అన్నారు. భారతీయ ప్రథమ కార్మిక సంఘం ఏఐటియుసి ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాతీయ సమితి సమ్మేళనాలు విశాఖలో సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో జరగున్నాయని, 3న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఈ బహిరంగ సభకు ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల సభ్యులు తరలిరావాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి తుప్పాకుల లక్ష్మీనారాయణ, బంగారు రాజేష్, ఎల్లారావు, నిమ్మకాయల ఈశ్వరరావు, సింగంపల్లి రమణ, సత్యనారాయణ, నక్క అప్పన్న, మణికంఠ, ముద్దాడ కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమన్వయంతో పనిచేయాలి : జేసీ

విశాలాంధ్ర – కాకినాడ : సెప్టెంబర్ 7న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో నిమజ్జన వినాయక వేడుకలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కోర్టు హాలు సమావేశ మందిరంలో వినాయక చవితి, నిమజ్జన ఉత్సవాల నిర్వహణపై జేసీ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని ఘాట్‌ల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణానికి హాని కలవకుండా శాంతియుతంగా జరుపుకునే విధంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఉత్సవ కమిటీలు, శాంతి సంఘాల వారిచే సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. విగ్రహాల తయారీకి రసాయన రంగులను వాడకుండా సహజసిద్ధమైన రంగులను వాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించేలా ఉత్సవ కమిటీలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. నవరాత్రులకు గణేష్ ఆలయాలు బహిరంగ ప్రదేశాల్లో రోడ్లపై విగ్రహాలను ప్రతిష్ఠించడం కొరకు సంబంధిత శాఖలు రెవెన్యూ, పోలీస్, స్థానిక సంస్థలు,విద్యుత్, అగ్నిమాపక శాఖల్లో నుంచి అనుమతి పొంది తర్వాత మాత్రమే కమిటీ విగ్రహ ప్రతిష్ట చేయాలని ఆయన సూచించారు..ఘాట్ల వద్ద మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో డా డి తిప్పేనాయక్, పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు, కాకినాడ ఆర్డీవో ఈట్ల కిషోర్, పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్అండ్‌బి, మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వనమహోత్సవం

విశాలాంధ్ర – గండేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జన సైనికులు నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద శుక్రవారం మొక్కలు నాటారు. గండేపల్లి మండలం మల్లేపల్లిలో శుక్రవారం గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలగరెడ్డి భద్రరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ రామకుర్తి నరసింహ, కాటేపల్లి భద్రం, చింతపల్లి వీరభద్రరావు, దార్లంక నూకరాజు, బలిరెడ్డి శివ శ్రీధర్, కాపుగంటి బాబులు పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

చీరలు అందచేసిన నాగబాబు సతీమణి పద్మజ, శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్

విశాలాంధ్ర – పిఠాపురం : శ్రావణమాసం చివరి శుక్రవారం పిఠాపురంలోని శక్తిపీఠం శ్రీ పురుహూతిక అమ్మవారి ఆలయంలో సంప్రదాయబద్ధంగా వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న ఆడపడుచులకు స్థానిక శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత ఖర్చులతో పంపిన పసుపు, కుంకుమ, చీరలు అందచేశారు. పవన్ కళ్యాణ్ తరపున ఆయన వదిన, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు సతీమణి పద్మజ, శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న ఆడపడుచులందరికీ పసుపు, కుంకుమ, చీరలు కానుకగా అందజేశారు. పద్మజ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, బొట్టు పెట్టి మరీ సారె అందచేశారు. అనంతరం సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాలు ప్రారంభించారు. పిఠాపురం ఆడపడుచులతో కలసి పద్మజ వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో ఘనంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాల నేపథ్యంలో ఉదయం 5 గంటల నుంచే పురుహూతిక అమ్మవారి ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. వందలాదిగా తరలివచ్చి భక్తి శ్రద్ధలతో వ్రతమాచరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మూడు బ్యాచులుగా వ్రతాలు నిర్వహించే విధంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. తొలుత నాగబాబు సతీమణి పద్మజ పురుహూతిక అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో తలపెట్టిన సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలకు అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. వ్రతమాచరించే ఆడపడుచులందరికీ అమ్మవారి కృపాకటాక్షాలు కలగాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర - ఏలేశ్వరం :ఏపీపీటీడీ జాతీయ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలేశ్వరం పట్టణంలోని స్థానిక బస్ డిపో నందు, ఏపీపీటీడీ కాకినాడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె రవి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏపీపీటీడీలో పనిచేయుచున్న డ్రైవర్స్ మరియు కండక్టర్స్‌కు ఈ నెల నుంచి నైట్ హాల్ట్ అలవెన్సులు ట్రెజరీ నిలుపుదుల చేయుట వలన, భోజన విరామ సమయంలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమునకు ఏలేశ్వరం డిపో యునైటెడ్ వర్కర్స్ యూనియన్ వారు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసి, ఈ గేట్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2022 నుండి 23 వరకు ఉన్న పెండింగ్ ఎన్కామ్మెంట్‌ను వెంటనే ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. అర్హులైన వారికి ఏఏఎస్‌లు ఇంక్రిమెంట్ అరియర్స్ ఇప్పించాలన్నారు. మెడికల్ రీఎంబర్స్మెంట్ బిల్లులు మరియు ఏపీ జీఎల్ఐ బిల్లులు అంతేకాకుండా జీఐఎస్ బిల్లులు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి కేటీ మూర్తులు, గ్యారేజ్ ప్రెసిడెంట్ మరియు సెక్రటరీలు శేఖర్, అప్పలరాజు, చింతపల్లి సతీష్, చినబాబు, శివ, ఎంవి రావు మరియు అధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.:

లైంగిక వేధింపులపై అవగాహన

విశాలాంధ్ర - ఆలమూరు : మహిళలు లైంగిక వేధింపులకు గురైతే ఫిర్యాదు చేయాలని రావులపాలెం సర్కిల్ సిఐ విద్యాసాగర్ కోరారు. మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు నివారణకు ఆలమూరు మండలంలోని చెముడులంక గ్రామంలో షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో స్థానిక ఎస్సై ఎం అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అలాగే ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలు, కళాశాలల్లో బాలికలు, పని చేసే చోటు మహిళలు లైంగిక వేధింపులకు గురైతే తప్పనిసరిగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏఎస్ఐ రమణారెడ్డి, పాఠశాల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత ప్రక్వడపై అవగాహన సదస్సులు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎంఈఓ కార్యాలయంలో కాకినాడ జిల్లా సమగ్ర శిక్ష సీఎంఓ చామంతి నాగేశ్వరరావు సీఆర్పీలకు స్వచ్ఛత ప్రక్వడపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి స్వచ్ఛత ప్రక్వడ దీన్ స్థానికంగా ప్రచారం చేయాలన్నారు. సెప్టెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు గ్రామాలలో స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన అనంతరం మండలంలోని ఒమ్మంగి, ధర్మవరం జడ్పీ హైస్కూల్‌లో ప్రత్తిపాడు, గొల్లప్రోలు ఎంఈఓలు వి రాజబాబు, బొడ్డేటి శివప్రసాద్‌తో కలిసి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించారు.

మానవ మనుగడకు స్వచ్ఛమైన గాలి అవసరం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కొవ్వూరు : మానవ జీవన మనుగడకు స్వచ్ఛమైన గాలి అవసరమని, రోజు రోజుకి కలుషితమవుతున్న వాయు కాలుష్యాన్ని నివారించి స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందించే శక్తి చెట్లతోనే ఉన్నదని, ప్రతి వ్యక్తి ఒక మొక్కను నాటడం, దానిని పెంచడం బాధ్యతగా తీసుకోవాలని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని సర్ ఆర్థర్ కాటన్ విగ్రహం నుండి రైల్వే గేట్ వరకు వన మహోత్సవాలలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తి పైన ఉన్నదని భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే లక్ష్యంగా మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యతలను చేపట్టాలని, కోరారు. ఒక చెట్టు నుండి మూడు కోట్ల మంది స్వచ్ఛమైన గాలిని పీలుచుకునే విధంగా ఆక్సిజన్ లో అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి, కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంఠమణి

రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ,కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, సూర్యదేవర రంజిత్ కుమార్ , మద్దిపట్ల సురేష్, 19వ వార్డు కౌన్సిలర్ కిలాని వీరలక్ష్మి, బర్ల శ్రీను,జనసేన కొవ్వూరు నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, కొవ్వూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు కడదారి నవ్య, భారతీయ జనతా పార్టీ నాయకులు బోడపాటి ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ వర్క్‌షాప్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - అమలాపురం : అఖిలభారత యువజన సమైక్య జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం అమలాపురం సీపీఐ (కొరసాల వారి స్ట్రీట్) కార్యాలయంలో కామ్రేడ్ ఉగ్గిరాల సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ బి బాలకృష్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ మూడు, నాలుగు, ఐదు తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి వర్క్ షాప్‌లో పాల్గొనటానికి అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి పదిమంది ప్రతినిధులు వెళ్లాలని, కన్వీనర్,కో కన్వీనర్ మరో ఇద్దరు జిల్లా కార్యవర్గ సభ్యులు అమలాపురం నుంచి ఇద్దరేసి కార్యవర్గ సభ్యులు రాజోలు, ముమ్మిడివరం నుంచి రామచంద్రపురం, కొత్తపేట నుండి ఒక్కొక్కరుగా కోటాను కేటాయించడం జరిగిందని కన్వీనర్ బీబీ కృష్ణ తెలియ జేసారు. సమావేశం అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో యువతను విద్యార్థులను వ్యాపారవస్తువుగా ఎంచుకొని గంజాయి ఇతర మత్తు మందులు వ్యాపారం సాగించిందని కూటమ ప్రభుత్వం మత్తు మందులు ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో విచ్చల విడిగా నడిచిన గంజాయిని అరికట్టి క్రమంలో అంబేద్కర్

కోనసీమ జిల్లా గంజాయి రహిత జిల్లాగా తీసుకుని రావాలని ఎఐవైఎఫ్ భావిస్తుందని, వినాయక చవితి అనంతరం జిల్లాలో ఉన్న అన్ని విద్యా సంస్థల యాజమాన్యాలు సహకారంతో విద్యార్థులను చైతన్య పరిచి విద్యార్థి యువజన సంఘాల ఆర్గనైజేషన్ల జిల్లా ఉన్నతాధికారులు ద్వారా గంజాయి రహిత జిల్లాగా తీసుకు రావడానికి గట్టి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనను జిల్లా కార్యవర్గ ఏకగ్రీవంగా ఆమోదించింది. జిల్లా కోశాధికారి పనసా శ్రీనివాసరావు వందన సమర్పణతో ముగిసింది.

ఎస్పీఎఫ్ యూనిఫాం మార్పు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళంలో పనిచేస్తున్న కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ స్థాయి సిబ్బంది ఇప్పటివరకు ధరిస్తున్న ఖాకి బారెట్ క్యాప్, రెడ్ లెదర్ బెల్ట్, లోగో మార్పు చేసి కొత్తగా రూపకల్పన చేసినవి అందచేయ్యడం జరిగిందని జోన్ కమాండెంట్ డాక్టర్ కె నరసింహారావు పేర్కొన్నారు. ఎస్పీఎఫ్ రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో జోన్ కమాండెంట్ డాక్టర్ కె నరసింహారావు ఆవిష్కరించి హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ లకు అందచేశారు. ఈ సందర్భంగా గురువారం ఎస్పీఎఫ్ రాజమహేంద్రవరం జోన్ కమాండెంట్ డాక్టర్ కె నరసింహారావు మాట్లాడుతూ, ప్రత్యేక రక్షణ దళాధిపతి సి ఎం త్రివిక్రమ వర్మ ప్రతిపాదనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హోం శాఖ జీవో ఎం ఎస్ నెంబర్ 93 ద్వారా ప్రస్తుతం ధరిస్తున్నటువంటి ఖాకి బారెట్ క్యాప్, రెడ్ లెదర్ బెల్ట్ మరియు భుజముపై ధరించే లోగోలో మార్పు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసి యున్నారని పేర్కొన్నారు. ఆమేరకు ఇప్పటినుండి కానిస్టేబుల్ మరియు హెడ్ కానిస్టేబుల్ స్థాయి అధికారులు ఖాకీ బారెట్ క్యాప్

బదులుగా ప్రస్తుతం పోలీసు శాఖలో ధరిస్తున్న మాదిరిగా బ్లూ పీక్ క్యాప్, రెడ్ లెదర్ బెల్ట్ బదులుగా బ్లాక్ లెదర్ బెల్ట్ , భుజానికి ధరించే లోగోలో పూర్ణకుంభానికి బదులుగా గండభేరుండ పక్షి కలిగిన లోగోను సిబ్బంది అందరూ ధరించవలసి ఉంటుందన్నారు. ఈ మార్పు పట్ల ఎస్పీఎఫ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఈ మార్పు కి కారణమైన దళాధిపతి సీఎం త్రివిక్రమ వర్మ గారికి , రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు పి.వి.ఎస్.ఎ.డి.ప్రసాద రావు, ఒ. కృష్ణయ్య, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, తదితరులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నల్లమిల్లికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - పెదపూడి : గత ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ తప్పులను పత్రికల్లో ప్రచురిస్తున్నామనే కారణంగా 12 మంది విలేకరులపై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపించడం జరిగిందని బిక్కవోలు మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవిఎస్ఎన్ రెడ్డి (సూర్య రెడ్డి) అన్నారు. శుక్రవారం బిక్కవోలులో ఎంవివిఎస్ఎన్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ విలేకరులపై పెట్టిన కేసును జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు అక్రమ కేసుగా పరిగణించి ఈనెల 28న కొట్టి వేయడం జరిగిందని న్యాయమే గెలిచిందని తెలిపారు. వైసీపీ నేతలు అక్రమంగా కేసులో ఇరికించినప్పటికీ అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కేసు కొట్టేసేవరకు తమకు ఎంతో అండగా నిలిచారని ఆయన చేసిన మేలు ఎప్పటికీ మరువలేనిదంటూ అదే విధంగా మా వెన్నంటి నిలిచిన పందలపాక ఉప సర్పంచ్ పడాల వెంకట రామారెడ్డి (బుజ్జి)కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. అనంతరం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్య రెడ్డి ఆధ్వర్యంలో విలేకరులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

జానకిరామయ్య విగ్రహ ధ్వంసంపై నిరసన

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని నర్సిపూడిలో తూర్పు వీధి రామాలయం దగ్గర ఉన్న కీర్తిశేషులు ఉండమట్ల జానకి రామయ్య విగ్రహాన్ని గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు గోనుసంచులతో పాటుగా టైర్లు వేసి నిప్పు పెట్టారు. దీంతో శుక్రవారం ఉదయం విషయం తెలుసుకున్న గ్రామస్తులు, రామాలయం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే వారిని అరెస్ట్ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలమూరు ఎస్సై ఎం అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన పరిస్థితులను సమీక్షించారు. అనంతరం స్థానికులు పోలీసుల సమక్షంలో విగ్రహాన్ని శుభ్రం చేసి పాలాభిషేకం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం అశోక్ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - తాళ్ళపూడి : ప్రస్తుత సమాజం లో పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని, ప్రతి ఒక్కరు వీలైనంత వరకు ఒక్క మొక్కనైనా నాటి సంరక్షించాలని తాళ్లపూడి ఎంపిడివో టి.ఎన్.బి రమణ పేర్కొన్నారు. వనమహోత్సవం లో భాగంగా మొక్కలు నాటాలని ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో నేడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. దీని లో భాగంగా వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ లో కొబ్బరి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కొమ్మిరెడ్డి పరస రామారావు విచ్చేసి మొక్కలు నాటే కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లొ పాల్గొన్న ఎన్.ఆర్.జి.ఎస్ ఏ.పి.ఓ సి.ఎచ్.రమాదేవి మాట్లాడు తూ 25 కొబ్బరి మొక్కలు అంద చేసామని తెలిపారు. వీటి సంరక్షణ కు చర్యలు తీసుకుంటామని రమేష్ తెలిపారు. తాళ్లపూడి మండల ఎంపీడీఓ రమణ, తహశీల్దార్ రాజేంద్రనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ గరగ శ్రీనివాస్, ఉపాధి సిబ్బంది, కళాశాల సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

వాగ్దేవి క్లబ్ వనమహోత్సవం

విశాలాంధ్ర - అమలాపురం : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమలాపురం శ్రీ వాగ్దేవి ఆల్ఫా లియో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లియో క్లబ్ ప్రెసిడెంట్ లియో లయన్ జంపన సౌమ్య ఆధ్వర్యంలో శ్రీ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మొక్కలు నాటారు. లియో క్లబ్ కార్యదర్శి లియో లయన్ సాయి ప్రవీణ్య, లియో క్లబ్ కోశాధికారి లియో లయన్ జంపన సిద్ధార్థ వర్మ పాల్గొన్నారు.

దంత సమస్యలకు ఉచిత చికిత్స : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : సెప్టెంబర్ ఒకటి, రెండు, మూడు తేదీల్లో పొలమూరులో ఉచితంగా దంత సమస్యలకు చికిత్స అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిఎస్ఎల్ మెడికల్ కళాశాల, నల్లమిల్లి మూలారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దంత వైద్య శిబిరాలు సందర్శించి జిఎస్ఎల్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ గన్ని సందీప్ తో కలిసి విద్యార్థులకు డెంటల్ కిట్లను అందజేశారు. అనంతరం 1,2,3 తేదీల్లో జరిగే దంత వైద్య శిబిర కరపత్రాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జిఎస్ఎల్ ఆధ్వర్యంలో 20 రోజులపాటు ప్రతి ఇంటికి వెళ్లి దంత సమస్యలపై సర్వే చేపట్టడం జరిగిందని సుమారు 70 వేల మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

నేడు పెన్షన్ పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర - సీతానగరం: నేడు పెన్షన్లు పంపిణీకి అంతా సిద్ధం అని ఎంపిడిఓ కె రమేష్ అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల అధికారులతో పెన్షన్ల పంపిణీ పై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కె రమేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాల మేరకు శనివారం ఉదయం నుంచి అన్ని గ్రామాలలో 250 మంది సచివాలయ, మండల అధికారులు ఆధ్వర్యంలో సుమారు నాలుగు కోట్ల 83 లక్షల నగదును లబ్ధిదారులకు ఉదయం నుండే తను ఇంటి వద్ద పెన్షన్లు పంపిణీ చేయనున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐగా రామ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - సీతానగరం: నూతన ఎస్ఐగా రామ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సీతానగరం మండలం ఎస్ఐగా డి రామ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. డి రామ్ కుమార్ విజయవాడ నుండి బదిలీపై సీతానగరం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు.

అక్రమ ఇసుక రవాణాపై చర్యలు

విశాలాంధ్ర - సీతానగరం: అక్రమ ఇసుక రవాణా అడ్డుకునే విధంగా చర్యలు. మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ర్యాంపులు, వినాయక నిమర్జనకు అనువుగా ఉండే ర్యాంపులను శుక్రవారం కోరుకొండ సి ఐ సత్య కిషోర్, తహసిల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. దీనిలో భాగంగా అక్రమ ఇసుక రవాణా అడ్డుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ చక్ర రెడ్డి, అర్ ఐ లక్ష్మి దేవి, వి ఆర్ ఓలు, వి ఆర్ ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ బహిరంగ సభను జయప్రదం చేయండి

ఉద్యోగ బదిలీల్లో
ధన ప్రవాహాన్ని ఆపండి
అధిక ధరలపై సెప్టెంబర్ 3న
జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన
సీపీఐ జిల్లా కార్యదర్శి
తాటిపాక మధు

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం : సెప్టెంబరు మూడో తేదీన విశాఖపట్నంలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాల సందర్భంగా జరిగే బహిరంగ సభను భారీ ప్రదర్శన ను పెద్ద ఎత్తున కార్మికులోకం జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం స్థానిక మెరక వీధుల్లో గల జట్టు లేబర్ యూనియన్ కార్యాలయంలో మేస్త్రీ ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జట్టు లేబర్ యూనియన్ అధ్యక్షులు కుండ్రపు రాంబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాటిపాక మధు మాట్లాడుతూ విశాఖ ఉక్కు నగరంలో ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు 1 2 3 తేదీల్లో జరుగుతున్నాయని మూడో తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు సరస్వతీ పార్కు నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు మహా ప్రదర్శన జరుగుతుందని మధ్యాహ్నం మూడు గంటలకు గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ జరుగుతుందని ఆయన పిలుపునిచ్చారు విశాఖ ఉక్కు ప్రైవేటుగా వ్యతిరేకంగా ఏఐటీయూ సీతో పాటు అన్ని కార్మిక సంఘాలు పోరాడుతున్నా యని ఉక్కు కార్మికులకు సంఘీభావం ప్రకటించడానికి ఉక్కునగరంలో ఏఐటీయూసీ జాతీయ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. గత రెండు నెలలుగా అన్ని ప్రభుత్వ విభాగాల్లో బదిలీలు జరుగుతున్నాయని ఈ బదిలీల్లో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయని కొంతమందిని ఎమ్మెల్యేలు సీనియార్టీ లేకపోయినా తన కులం పేరుతో ప్రమోషన్లు ఇస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. త్వరలోనే ఎక్కడెక్కడ అవినీతి జరుగుతుందో ఆ సమాచారాన్ని రాష్ట్ర పార్టీకి తెలియజేసి ముఖ్యమంత్రికి అందజేస్తామని మధు పేర్కొన్నారు. అధిక ధరలపై సెప్టెంబర్ 1 నుండి ఆరో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార ఆందోళన నిర్వహిస్తున్నామని ఆరో తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని దీనికి అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున తరలిరావాలని మధు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జట్టు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ అధికార బాడి సభ్యులు దేవుడు బాబు కాళ్ళ అప్పలనాయుడు దుర్గ ప్రసాద్ వెంకట్రావు సీనియర్ మేస్త్రిలు పాల్గొన్నారు.

సందర్శకులకు అనువుగా చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ రూరల్ మండలంలోని వాకలపూడి వద్దనున్న ఎన్టీఆర్ బీచ్ పార్క్ సందర్శకులకు అనువుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ మునిసిపల్ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలతో కలిసి పంచాయతీ, సర్వే, పర్యాటకశాఖ, శిల్పారామం అధికారులతో కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ రెండు నాటికి వాకలపూడి వద్దనున్న ఎన్టీఆర్ బీచ్ పార్క్ సందర్శకులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. హరిత రిసార్ట్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ రహిత, పర్యావరణ సహిత, క్లీన్ అండ్ గ్రీన్‌గా నిర్వహించాలని సందర్శకులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరింగ ఓ ఆ ఎం ఆపరేటర్‌ను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య, సర్వే ఏడి బి లక్ష్మీ నారాయణ, పర్యాటకశాఖ రీజినల్ డైరెక్టర్ వి స్వామినాయుడు, డివిజినల్ మేనేజర్ పవన్ కుమార్, జిల్లా పర్యాటకశాఖ అధికారి పసుపులేటి పోశయ్య, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, తూర్పుగోదావరి జిల్లా పర్యటకశాఖ అధికారి వెంకటాచలం, డీఈ సత్యనారాయణ, ఏఈ వెంకటేష్, శిల్పారామం ప్రతినిధి మోహన్ తేజ ఇతర అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

ధర్మ రక్షణకు సహకరిస్తాం : ఎంపీ ఉదయ్

విశాలాంధ్ర - కాకినాడ : ధర్మ రక్షణకు పూర్తిగా సహకరిస్తామని ప్రస్తుతం ఒక పాదం పైన ధర్మం నడుస్తోందని పెద్దలు చెప్పినట్లుగా వింటున్నామని పార్లమెంటు సభ్యులు ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. శ్రీమదాంధ్ర వేదశాస్త్ర పరిషత్ ఆధ్వర్యంలో 70వ వేదశాస్త్ర పండిత సన్మానసభ స్థానిక రామారావుపేటలో నున్న శ్రీగాయత్రి మడపంలో శుక్రవారం మధ్యాహ్నం పరిషత్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ శ్రీరామ భగవతీ అధ్యక్షతన ఘనంగా జరిగింది. తొలుత పరిషత్ సభలను గాయత్రి మాత చిత్రపటం ముందు రాష్ట్రపతి అవార్డు గ్రహీత విశ్వనాథ గోపాలకృష్ణ(రాజమండ్రి) జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్య అతిథిగా ఎంపి ఉదయ్ ప్రసంగిస్తూ వేదాల పరిరక్షణలో పండితులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ధర్మ రక్షణ కార్యక్రమాలకు ప్రభుత్వం నుండి పూర్తిసహాయసహకారాలను అందిస్తామన్నారు. ఉపన్యాసకులుగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత విశ్వనాథ గోపాలకృష్ణ మాట్లాడుతూ వేదాల సంరక్షణద్వారానే సమాజాన్ని రక్షించగలమని అందుకే చరిత్రలో వేలాది వేదపాఠశాలలు ఉన్నట్లు చరిత్ర ద్వారా మనకు తెలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీనివాస నిరంజన్ శ్రీదత్తాత్రేయ గురుకుల వ్యవస్థాపకులు గుళ్ళపల్లి శ్రీసీతారామచంద్ర ఘనపాఠి తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంతో హరితాంధ్రప్రదేశ్ సాధ్యం

విశాలాంధ్ర - రాజానగరం : పచ్చదనం పెంపుతో హరితాంధ్ర ప్రదేశ్ సాధ్యమని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మండలకేంద్రమైన రాజానగరం ఎంపిడివో కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం జరిగిన వనం మనం కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన బత్తుల వెంకట లక్ష్మి పలు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగముగా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని కాపాడేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నేతృత్వంలో వనం- మనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంగిశెట్టి చంటిబాబు, జనసేన మండల కన్వీనర్ వెగిశెట్టి రాజు, ఎన్డీఏ కూటమి నాయకులు కిమిడి శ్రీరాం,కంచపట్ల రామకృష్ణ,తోట రామకృష్ణ,గళ్ళ రంగా,కుర్రి నాగబాబు,పిదుగు సురేష్, ఆళ్ల శివ, అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావు,తహశీల్దార్ ఎన్.లక్ష్మి లావణ్య,ఇంచార్జీ ఎంపిడివో ఎం.సుబ్రమణ్యం, ఎంఈవోలు రామన్న దొర పాల్గొన్నారు.

600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలం లోని మల్లిసాల శివారులో నిర్వహిస్తున్న సారాబట్టీపై పోలీసులు దాడి చేసి 600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశారు. ఎస్ఐ రఘునాధరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తనకు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించి బెల్లం ఊట ధ్వంసం చేయడం జరిగిందన్నారు. సారా తయారీకి పాల్పడుతున్న చీకట్ల త్రిమూర్తులు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అతనిపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై తెలిపారు.

అత్యాచార ఘటనలో నిందితుడికి జైలుశిక్ష

విశాలాంధ్ర - అమలాపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం ఉప్పలగుప్తం మండలం ఎన్ కొత్తపల్లి గ్రామానికి చెందిన యువతి డిగ్రీ పూర్తి చేసి విద్యా వలంటీర్‌గా స్థానిక పాఠశాలలో పనిచేస్తుంది. అదే గ్రామానికి చెందిన కొప్పాడి నాగబాబు ఆమెను 2011లో శారీరకంగా అనుభవిస్తూ, పెళ్లి చేసుకునేందుకు నిరాకరించడంతో 26 సెప్టెంబర్ 2019న ఉప్పలగుప్తం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్సై సన్యాసినాయుడు కేసు నమోదు చేయగా. సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమరాజు కేసు దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం రాజమండ్రి మహిళా కోర్టు న్యాయమూర్తి బి బెన్నాయ్యా నాయుడు నిందితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ మహిళలపై అకత్యాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన ఎస్ఐ సన్యాసినాయుడను, సర్కిల్ ఇన్స్పెక్టర్లు భీమరాజు, వీరబాబును ఎస్పీ అభినందించారు. ప్రాసిక్యూషన్ తరపున న్యాయవాది మారిశెట్టి నాగేశ్వరరావు వాదించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - కరప : కరప గ్రామం ఎస్తేర్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా విజన్ కంటి ఆసుపత్రిలో కుమార్ రాజా చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ఎన్‌హెచ్ఆర్ పిఏఫ్ వారి సౌజన్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈనెల 2న ఏర్పాటు చేయడం జరిగిందని విజన్ ప్రాథమిక కంటి ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ పాల్గొని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 1గంట వరకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

మొక్కలు నాటి..వాటిని సంరక్షించండి : మంత్రి

విశాలాంధ్ర - నిడదవోలు : మొక్కలు నాటడం, వాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టడం ద్వారా నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధిస్తామని ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జడ్పీ హైస్కూల్లో వనం మనం కార్యక్రమంలో మంత్రి కందులు దుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నరసరావుపేటలో జరిగే వనం మనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. వారి స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించుకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధ్యమవుతా యన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని పిలుపు ఇచ్చారు. ఒక మొక్కను మహావృక్షంగా మార్చడంలో భాగస్వా మ్యం కావాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాలను సాధిస్తామన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వనం మనం కార్యక్రమం ఒక సామాజిక చైతన్యాన్ని కలిగించే కార్యక్రమని ఇందులో భాగస్వామ్యం అవడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో మన వంతు బాధ్యతను నిర్వహిద్దామన్నారు. సెప్టెంబరు 2న మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలన్నారు. మొక్కలు నాటి వాటి పురోభివృద్ధికి కృషి చేయాలని పవన్ కళ్యాణ్ పిలుపు నివ్వడం జరిగిందన్నారు. అదే తనకు నిజమైన పుట్టినరోజు కానుక అని ఉప ముఖ్యమంత్రి పేర్కొనడం, సమాజం పట్లబాధ్యత మన అంకితభావాన్ని చాటేందుకు ఇదో చక్కటి అవకాశంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ప్రభు త్వ పాఠశాలల్లో జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో ఎకో క్లబ్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు మొక్కలు నాటడం పై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, భూపతి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్, టిఎల్ పిఎస్ఎస్.కృష్ణవేణి, ఎంపిడిఓ, పి.శ్యామ్యూల్, మండల తాసిల్దార్ బి.నాగరాజు నాయక్, ఏ ఈ.ఎస్. హేమంత్,ఎంఈఓ, కే ఎన్ వి. గురు మూర్తి, పాఠశాల హెచ్ ఎం, సిహెచ్. పద్మ, నాయకులు రంగా రమేష్, బండి సత్యనారాయణ, నీలం రామా రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

విశాలాంధ్ర - యానాం : యానాం నియోజకవర్గంలో అనేక అంశాలపై స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తన నివాసంలో ప్రజాపనుల శాఖ మరియు పురపాలక శాఖ అధికారులతో అనేక అభివృద్ధి పనులపై సమీక్షించారు. గతంలో ఎమ్మెల్యే నిధులు, ప్రజాపనుల ఆధ్వర్యంలో అనేక పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, వాటి పనులు ఏపి కారణాలు చేత ఇంతవరకు ఎందుకు పనులు ప్రారంభించకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే గోలపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఇంజనీర్ కాళ్ళ నాగరాజు, జూనియర్ ఇంజనీర్ జ్యోతిరాజు, మరియు పురపాలక శాఖ ఏఈ కుమార్ పాల్గొన్నారు.

గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శుల బదిలీల కౌన్సిలింగ్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, IPS కాకినాడ, తూర్పు గోదావరి, డా అంబేద్కర్ కోనసీమ, ASR జిల్లాలలోని గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు కాకినాడ పోలీస్ కన్వెన్షన్ హాల్ నందు బదిలీల ప్రక్రియలో భాగముగా కౌన్సిల్లింగ్ నిర్వహించారు. దివ్యాంగులకు ప్రాధాన్యత ఇచ్చారు. సీనియరిటీ ప్రకారం వారు కోరుకున్న విధంగా బదిలీలు కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించారు. ఈ బదిలీల ప్రక్రియ కార్యక్రమము నకు అదనపు ఎస్పీ భాస్కరరావు, SEB అడిషనల్ ఎస్పీ ఖ శ్రీలక్ష్మి డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు శిక్షణ

విశాలాంధ్ర - రాజమహేంద్ర వరం రూరల్ : తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ భవనంలో రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజక వర్గ "స్కిల్ కాలేజ్ లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ సంయుక్త ఆధ్వర్యంలో "సీడాప్-డిడియు- జికెవై" పథకం ద్వారా 18సం నుండి 35 సం. వయోపరిమితి గల గ్రామీణ యువ తకు, వృత్తి శిక్షణ,ఉపాధి అవకా శాలను కల్పించేందుకై శిక్షణా తరగతులు సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభం కానున్నాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా-స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ డా. అల్లంరాజు శ్రీరామచంద్రమూర్తి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే విద్యా ప్రమాణాలు పెరుగుతాయి
- జిల్లాలో నాలుగువసతి గృహాల నూతన నిర్మాణం
- జిల్లాలో రూ.8కోట్లతో వసతిగృహాల మరమ్మతు
- విశాలాంధ్రతో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ

విశాలాంధ్ర -లింగపాలెం: సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదివే విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సంక్షేమశాఖ జెడి జయప్రకాష్ తెలిపారు. లింగపాలెం వచ్చిన సందర్భంగా విశాలాంధ్రతో మాట్లాడుతూ అనేక విషయాలు వెల్లడించారు. ఏలూరు జిల్లాలో 27 బాలుర, 32 బాలికల వసతి గృహాలు ఉన్నాయని వీటిలో6,700 మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. ఇంటర్,డిగ్రీ చదివే విద్యార్థులు 2,300మంది ఉన్నారని పేర్కొన్నారు.వసతి గృహాలలో చదివే ప్రతి విద్యార్థి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని తెలిపారు. తరచూ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని ప్రతి విద్యార్థి ఆరోగ్యం పై చెకప్ చేయిస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో ఉల్లాసంగా రాణిస్తారని దీనివల్ల మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. వసతి గృహాలలో అపరిశుభ్రత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో కైకలూరు,గుండు గొలను, ముదినేపల్లి, మండవల్లిలో ఒక్కొక్క వసతి గృహ నూతన భవనాన్ని రూ.4 కోట్లతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. వీటి నిర్మాణంతో జిల్లాలో ఉన్న 59 వసతి గృహాలలో 53 వసతిగృహాలకు పక్కా భవనాలు ఉన్నట్లు అవుతుందని మరో ఆరు వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాల్సి ఉందని ఆయన తెలిపారు. కొన్నేళ్లగా వసతిగృహాల మరమ్మతులకు సంబంధించి నిధులు కొరత ఉందని ఇప్పుడు ఆకొరత తీరుతుందని అన్నారు. వసతి గృహాలలో సౌకర్యాలు కోసం రూ7.90కోట్లు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని వివరించారు. పదవ తరగతి విద్య ప్రమాణాలను పరిశీలిస్తే 2023లో 78 శాతం ఉత్తీర్ణత, 2024లో 98 శాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ఏలూరు జిల్లాలో 59 వసతి గృహాలలో ఒక్కొక్క వసతి గృహానికి ముగ్గురు చొప్పున బీఈడీ అర్హత ఉన్న వాలంటీర్లను నియమిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో చింతలపూడి, రంగాపురం,ఆడమల్లి వసతి గృహాలకు డిమాండ్ ఉందని తెలిపారు. చింతలపూడిలో కాలేజీ బాలికలకు, ఆడ మల్లిలో బాలికలకు, రంగాపురంలో బాలురకు వసతి గృహాల అవసరాన్ని గుర్తించామని వీటికి సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి పంపామని అన్నారు. ప్రభుత్వం అనుమతిస్తే ఇక్కడ వసతి గృహాల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.వసతి గృహాలలో పనిచేసే సిబ్బందిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతున్నట్లు వివరించారు.

మొక్కలు నాటి.. కాలుష్యాన్ని నిర్మూలిద్దాం : జేసీ

విశాలాంధ్ర - ఏలూరు: మొక్కలు నాటి కాలుష్యాన్ని నిర్మూలించాలి అనే నినాదంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి తెలిపారు. శుక్రవారం వన మహోత్సవములో భాగంగా స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జాయింట్ కలెక్టర్ పి.దాత్రిరెడ్డి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షణకు మొక్కలు పెంచడం ఎంతో అవసరం అని తెలిపారు. ప్రస్తుత సమాజంలో కాలుష్యం పెరిగిపోయిందని చెట్లను నాటడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని చెప్పారు, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని పరిర క్షించుకోవచ్చని తెలిపారుజిల్లాలో 547 పంచాయతీలో పరిధిలో రెండు వందలు మొక్కలు చొప్పున నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిని డి. పుష్పమణి, కలెక్టరేట్ ఏవో నాంచారయ్య, పరిపాలన విభాగం సూపరింటెంట్లు పాల్గొన్నారు.

వనమహోత్సవం సామాజిక బాధ్యత : ఎంపీ

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: వన మహోత్సవం సామాజిక బాధ్యత అని దానిని నిరంతరం కొనసాగించాలని ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు మనం-వనం కార్యక్రమా నికి శ్రీకారం చుట్టిందన్నారు.భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణం అందిం చాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు. వృక్షసంపదతో ఆహ్లాదకరమైన, ఆరోగ్య వంతమైన వాతావరణం మన స్వంతమవుతుం దన్నారు. మొక్కలు నాటటంతో పాటుగా వాటి పరిరక్షణకు అందరూ కృషిచేయాలన్నారు. వనం - మనం తొలి విడత కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు ప్రతి ఇంటి ప్రాంగణంలో, ప్రతి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం-మనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పుట్టా మహేష్ కుమార్ కోరారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - అనపర్తి : పర్యావర ణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మొక్కలు నాటాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ రామారెడ్డి జడ్పీ హైస్కూల్లో మిషన్ హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి నేతలు సత్తి దేవదాన రెడ్డి, తాడి గంగిరెడ్డి,నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి అగ్రహారంలో..

విశాలాంధ్ర- పెరవలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శు క్రవారం మండలంలో గల కొత్తపల్లి అగ్రహారం సచివాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారి వెంకటరమణ సాయిబాబా నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బర్రె దొరస్వామి జిల్లా జనసేన జనరల్ సెక్రెటరీ ఉలుసు సత్య సౌజన్య, తదితర పాల్గొన్నారు.

ఉద్యోగుల పెన్షన్ పాత పద్ధతిలోనే కొనసాగించాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు శుక్రవారం మండల యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పుణ్యవతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు చేస్తున్న ఆందోళనపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ అనంతరం వృద్ధాప్యంలో భవిష్యత్ అగమ్య గోచర మౌతుందని దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుటుంబ సంక్షేమం డైరెక్టర్ ఆర్ రామలింగేశ్వరరావు, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డి రాజుబాబు, మండల కోశాధికారి ఎంవి రమణ, మండల అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్ నాగేశ్వరరావు, సిహెచ్ఎల్ గణేష్, వి రవితేజ, ఎం స్వామి కుమార్, రవికుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.